# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 10 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 187 | పేజీలు 08 | వెల : 6/-


## ఈ-రేస్‌పై చర్యలు తీసుకుంటాం

న్యాయపరంగా ముందుకెళ్తాం

నెక్స్ జెన్‌కు లబ్ధి చేకూర్చడం కోసమే బీఆర్ఎస్ సర్కారు నిర్వహణ

రూ.110 కోట్ల చెల్లింపు కోసం గత ప్రభుత్వం ఒప్పందం

నాటి మంత్రివర్గం, మంత్రి అనుమతి లేకుండా ఆ కంపెనీకి రూ.55 కోట్లు చెల్లించిన ఓ ఉన్నతాధికారి

మిగిలిన రూ.55 కోట్ల కోసం కంపెనీ నోటీసులిచ్చింది

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



సచివాలయ బిజినెస్ రూల్స్‌కి విరుద్ధంగా, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసుకున్న ఫార్ములా ఈ-రేస్ ఒప్పందం, నిర్వహణపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఏ విధమైన విధి విధానాలు పాటించకుండా, వ్యాపార సూత్రాలకు విరుద్ధంగా నెక్స్ జెన్ అనే కంపెనీకి లబ్ధి చేకూర్చడం కోసమే గతేడాది హైదరాబాద్‌లో 'ఫార్ములా ఈ-రేస్' నిర్వహించారని ఆరోపించారు. వచ్చే ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్న ఈవెంట్ నిర్వహణ కోసం నాటి మంత్రి వర్గం, సంబంధిత శాఖ మంత్రి అనుమతి లేకుండా ఇటీవల బదిలీ అయిన పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రూ.55 కోట్లను ప్రైవేటు కంపెనీకి చెల్లించారని భట్టి తెలిపారు. ఈవెంట్ నిర్వహణకు రూ.110 కోట్లతో ఒప్పందం జరగగా, మిగిలిన రూ. 55 కోట్లను చెల్లించాలని సదరు కంపెనీ నోటీసు పంపిందన్నారు.

మిగతా 8లో..

## ప్రజా పాలన దరఖాస్తులు రోడ్డు పాలు..

- బాల్ నగర్ ఫ్లైఓవర్ పై ప్రత్యక్షం
- ఎల్బీనగర్ జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా హయత్ నగర్ ప్రజల ఆందోళన..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా 6 గ్యారంటీ పథకాలను ప్రకటించింది. ఈ క్రమంలో అర్హులైన నిరుపేదల నుండి ప్రజా పాలన కార్యక్రమం ద్వార డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు అభయ హస్తం పథకం ద్వారా ప్రజల నుండి అధికారులు దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నా మంగళవారం చోటు చేసుకున్న ఓ సంఘటనతో హయత్ నగర్ లో అభయహస్తం పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అందుకు కారణం బాల్ నగర్ ఫ్లై ఓవర్ పై హయత్ నగర్ కు చెందిన ప్రజలు అభయ హస్తం పథకానికి చేసుకున్న దరఖాస్తులు ప్రత్యక్షం కావడం అందులో కొన్ని హయత్ నగర్ సుబ్రహ్మణ్య నగర్ కు చెందిన వి. కుమారస్వామి, కాసుబాగ్ కు చెందిన యామాల సత్యవతి అభయ హస్తం దరఖాస్తు ఫారాలు కనిపించడం ఆ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో హయత్ నగర్ ప్రజల్లో ఆందోళన పెరిగింది. ద్విచక్ర వాహనంపై యువకుడు బాల్ నగర్ ఫ్లైఓవర్ పై కొన్ని పేపర్లు తీసుకొని వెళుతుండగా అందులో నుండి కొన్ని పేపర్లు ద్విచక్ర వాహనం పై నుండి ఫ్లైఓవర్ పై పడిపోవడం జరిగింది. అటుగా వెళుతున్న కొందరు ఆ పేపర్లను పరిశీలించగా హయత్ నగర్ సర్కిల్ 3 కి చెందిన అభయ హస్తం పథకానికి దరఖాస్తు చేసుకున్న ఫారాలు కావడంతో ఈ విషయంపై కొందరు సదరు యువకుడిని నిలదీయగా పొంతన లేని సమాధానాలు చెప్పాడు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అబ్బాయి హస్తం పథకానికి సంబంధించిన దరఖాస్తు ఫారాలు జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే రోడ్లపైకి వచ్చాయని హయత్ నగర్ సర్కిల్ 3 ప్రజలు జిహెచ్ఎంసి అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

### హయత్‌నగర్ ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ పి. రవీందర్ కుమార్

ఈ విషయంపై టైమ్స్ ఆఫ్ వార్త ఎల్బీనగర్ ప్రతినిధి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ ను ఫోన్ లో వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ సర్కిల్ 3కి సంబంధించిన అభయ హస్తం దరఖాస్తు ఫారాలను వేరే కేంద్రానికి తరలించడానికి ఒక ఏజెన్సీకి అప్పగించడం జరిగిందని ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న సమయంలో తాడు ఊడిపోయి దరఖాస్తు ఫారాలు రోడ్డుపై పడడం జరిగిందన్నారు. దరఖాస్తు ఫారాలను చేరవేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు ఆ యువకుడి పై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడంతో పాటు ఏజెన్సీని క్యాన్సిల్ చేయడం జరిగిందన్నారు. తానే స్వయంగా వెళ్లి అన్ని దరఖాస్తు ఫారాలను పరిశీలించి తీసుకురావడం జరిగిందన్నారు. డిప్యూటీ కమిషనర్ గా తనపై బాధ్యత ఉంటుందని ఏజెన్సీ యువకుడి నిర్లక్ష్యం ఫలితంగా ఈ సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. అభయహస్తం పథకానికి దరఖాస్తు చేసుకున్న హయత్ నగర్ సర్కిల్ 3 కి చెందిన ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## కాళేశ్వరం అవినీతిపై సర్కార్ కన్నెర్ర..

మేడిగడ్డ నుంచి హైదరాబాద్ వరకు ప్రాజెక్ట్ కార్యాలయాలపై విజిలెన్స్ దాడులు

ఏక కాలంలో 10 బృందాల సోదాలు

ఈఎన్‌సీ మురళీధర్ ఆఫీసులో తనిఖీలు

విలువైన ఫైళ్లు, ఇతర పత్రాలు స్వాధీనం

మేడిగడ్డపై విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించండి : సీజేకు మంత్రి ఉత్తమ్ లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం కన్నెర్రజేసింది. మేడిగడ్డ నుంచి మొదలుకుని హైదరాబాద్‌లోని ఆ ప్రాజెక్ట్ కార్యాలయాలపై మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన 10 బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. హైదరాబాద్‌లోని ఎర్ర మంజిల్ జలసౌధలోని కాళేశ్వరం కార్పొరేషన్ ఆఫీసుల్లో తనిఖీలు చేశారు. విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కార్పొరేషన్ ఎమ్‌డీ హరిరాం, ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) మురళీధర్, రామగుండం ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు, ఓఅండ్ ఈఎన్‌సీ నాగేందర్ రావు కార్యాలయాల్లో సోదాలు చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దాదాపు 8 గంటల పాటు దాడులు నిర్వహించి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంపు హౌస్‌ల రికార్డులను వారు తీసుకెళ్లారు. కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా తీసుకున్న అప్పులు, ప్రాజెక్టు కు నీట్ లభ్యతపై హైడ్రాలజీ రిపోర్టులు, వర్క్ ఏజెన్సీలకు బిల్లుల చెల్లింపు సహా అన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. జలసౌధలో ఆరవ ఫ్లోర్‌లో ఉన్న సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సీఈ ఆఫీస్ నుంచి పలు ఫైళ్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కరీంనగర్ ఎల్ఎండీలోని ఇరిగేషన్

మిగతా 8లో..



## జులై 7కు నీట్ వాయిదా

న్యూఢిల్లీ: నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ ఈ ఏ డాది జులై 7వ తేదీకి వాయిదా వేసినట్లు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. ఆగస్టు 15న ఎలిజిబిలిటీకి కట్ ఆఫ్ డేట్‌గా ప్రకటించింది. ఈ పరీక్ష మార్చి 3న జరగాల్సి ఉంది. నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్, 2019 కింద ఎండి/ఎంఎస్, పిజి డిప్లమా కోర్సులకు నీట్ పిజి సింగిల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌గా ఉంది.

## ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి రూ.10 కోట్లు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి రూ.10 కోట్ల స్పెషల్ డెవలెప్‌మెంట్ నిధులు కేటాయిస్తున్నామని సిఎం, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నిధుల బాధ్యత ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులకు అప్పగిస్తున్నామన్నారు. ఇన్‌చార్జి మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గాలను ఆ యా జిల్లాల నాయకులు అభివృద్ధి చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని సిఎం సూచించారు. హైదరాబాద్‌లోని ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో మంగళవారం నాడు ఐదు జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు, ఎంఎల్‌ఎలతో సిఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గాల గెలుపు, అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధత ఉన్న అధికారులను నియమించుకోవాలని సూచించారు. అవినీతి అధికారులను ప్రోత్సహించేది లేదని, అధికారులు, పోలీసుల బదిలీల్లో పైరవీలకు తావు లేదని, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే పనులు చేయొద్దని సిఎం హితవు పలికారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. త్వరలోనే ఇందిరమ్మ కమిటీలను నియమించి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తామన్నారు. పార్టీ, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, పార్లమెంట్ ఎన్నికల్లో 12 స్థానాలకు తగ్గకుండా గెలిపించుకోవాలని ఆయన సూచించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
10-01-2024



## నెలాఖరులోపు సీఎంఆర్ కేటాయింపులను పూర్తి చేయాల్సిందే



### రైస్ మిల్లర్లకు తేల్చి చెప్పిన కలెక్టర్

### ఉల్లంఘనలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరిక

**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ కలెక్టరేట్**

రైతుల నుంచి ప్రభుత్వపరంగా కొనుగోలు చేసి సమకూర్చిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరుపుతూ ఈ నెలాఖరులోగా నిర్దేశిత కోటాకు అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలను భారత ఆహార సంస్థకు చేరవేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రైస్ మిల్లర్లకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి రైస్ మిల్లులో పూర్తి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ కరాఖండీగా తేల్చి చెప్పారు. సీఎంఆర్ లక్ష్య సాధనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ మంగళవారం తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారులు, ఎఫ్ సీ ఐ ఏరియా మేనేజర్ తదితరులతో కలిసి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో సీఎంఆర్ కేటాయింపులపై కూలంకషంగా చర్చించారు. నిర్ణీత లక్ష్యం మేరకు మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్



రైస్ ను అందించకపోవడం పట్ల కలెక్టర్ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంఆర్ కేటాయింపుల్లో జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నందున, ఇకపై మిల్లర్ల అలసత్వాన్ని తాము ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలోని రైస్ మిల్లులలో ప్రతి రోజు కనీసం 6 వేల మెట్రిక్ టన్నుల మేర కస్టమ్ మిల్లింగ్ జరిపే సామర్థ్యం ఉన్నప్పటికీ, సగటున కేవలం 2 వేల మెట్రిక్ టన్నుల వరకే మిల్లింగ్ జరుగుతోందని అసంతృప్తి వెలిబుచ్చారు. దాదాపు 35 వరకు మిల్లులు ఇంతవరకు అసలు సీ.ఎం.ఆర్ కేటాయింపులనే ప్రారంభించలేదని ఆక్షేపిస్తూ, నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టమైన హెచ్చరికలు చేశారు. తాము ఎలాంటి సాకులు వినదల్చుకోలేదని, అవసరమైతే ధాన్యాన్ని కొనుగోలు చేసి అయినా నిర్ణీత గడువులోపు లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లకు తేల్చి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రైస్ మిల్లులలో తప్పనిసరిగా పూర్తి స్థాయి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ రైస్ మిల్లింగ్ జరుపుతూ, ఈ నెలాఖరు లోపు ఎఫ్ సీ ఐ కి నిల్వలు చేరవేయాలని గడువు విధించారు. అవసరమైతే ప్రైవేట్ ధాన్యం మిల్లింగ్ కు విరామం ఇచ్చి, సీ.ఎం.ఆర్ లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో బాయిల్డ్ రైస్ నిల్వలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు నెలకొని ఉంటే జిల్లా యంత్రాంగం తరపున తప్పనిసరిగా వాటిని పరిష్కరిస్తామని అన్నారు. మిల్లర్లు పంపించే సీఎంఆర్ నిల్వలను వెంటదివెంట దిగుమతి చేసుకునేలా గోడౌన్ల వద్ద కూలీల సంఖ్య పెంచాలని, మిల్లర్లకు కోరిన వెంటనే గోడౌన్లలో బియ్యం దిగుమతి కోసం ఎక్కడ స్థలం అందుబాటులో ఉంటే అక్కడికి మిల్లర్లను అనుమతించాలని ఎఫ్.సీ.ఐ అధికారులకు కలెక్టర్ సూచించారు. కాగా, ఇప్పటికే 2022 - 2023 ఖరీఫ్,రబీ సీఎంఆర్ లక్ష్య సాధనకు చేరువలో ఉన్న రైస్ మిల్లులలో 2023 - 2024 ఖరీఫ్ సీజన్కు సంబంధించి కూడా కస్టమ్ మిల్లింగ్ నిర్వహించేలా అనుమతించాలని పలువురు రైస్ మిల్లర్లు కోరగా,కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని అన్నారు.ఈ సమావేశంలో డీఎస్ఓ చంద్రప్రకాష్, సివిల్ సప్లయిస్ డీ.ఎం జగదీశ్, ఎఫ్.సీ.ఐ ఏరియా మేనేజర్ వర్మ,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వి.మోహన్ రెడ్డి, కాపర్తి శ్రవణ్, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాపాడటంలో ఏఐటీయూసి ముందుంటుంది



**టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి**

కార్మికుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తూ, కార్మికుల హక్కులను కాపాడటంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ముందుంటుందని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, భీమానాథుని సుదర్శన్ లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ నూతన ప్యాకెట్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులకు జనవరి నెలలో రావలసిన సర్వీస్ లింక్ అప్ గ్రేడేషన్ పదోన్నతులు కొంత ఆలస్యమైనవని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య చొరవతో మరో రెండు రోజుల్లో ఎస్ఎల్పి పదోన్నతులు ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు.ఏరియాలోని కాసీపేట 2 గనిలో ప్రమాదాన్ని గుర్రై,గోదావరిఖని సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సీనియర్ మైనింగ్ సర్దార్ మచ్చ రమేష్ కుటుంబానికి ఏఐటీయూసీ పోరాట ఫలితంగా న్యాయం జరిగిందన్నారు. అదేవిధంగా ఒకటి,రెండు రోజుల్లోనే సంస్థ అందించే నూతన క్యాలెండర్ ను కార్మికులకు అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, నాయకులు ఆంతోని దినేష్, తుమ్మ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### గుర్తు తెలియని వ్యక్తులకు ఓటిపి చెప్పి మోసపోవద్దు..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పథకాలను ఆసరాగా తీసుకుని అమాయక ప్రజలకు ఫేక్ కాల్స్ చేసి కాస్తో కూస్తో దాచుకున్న సొమ్మును కూడా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్లాన్ వేస్తున్నారని అన్నారు.ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అభయ హస్తం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. అభయ హస్తం పథకాలు మంజూరు చేయిస్తామని చెప్పి గుర్తుతెలియని వ్యక్తులు మీ మొబైల్ ఫోన్ కి ఫోన్ చేసి లేదా వాట్సప్ లో లింక్ ద్వారా గాని ఓటీపీ అడిగే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు ఓటీపీ నంబర్ ను గుర్తుతెలియని వ్యక్తులు చెప్పి డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు.ఆన్లైన్ ద్వారా డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తులు ఎవరైనా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## మండల కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట - కామారెడ్డి**

డేటా ఎంట్రీ లో ఎలాంటి తప్పులు లేకుండా క్వాలిటీ డేటా ఎంట్రీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. రాజంపేట మండల కేంద్రంలో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా సేకరించిన అభయ హస్తం దరఖాస్తు ఫారాల డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రజల నుంచి ప్రభుత్వం దరఖాస్తులను సేకరించిందని తెలిపారు. దరఖాస్తులను పూర్తిస్థాయిలో సమగ్రంగా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఆపరేటర్లు కు కేటాయించిన దరఖాస్తు ఫారాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు ఫారాలు లబ్ధిదారులు నింపిన వివరాలు సమగ్రంగా ఆన్లైన్లో నమోదు చేపట్టాలని సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా క్వాలిటీ డేటా ఎంట్రీ జరిగేలా ఎంపీడీవో బాలకిషన్, తాసిల్దార్ అనిల్ కుమార్ పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

## అయేషా ఫాతిమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**





రెంజల్ మండల కేంద్రంతో పాటు కళ్యాపూర్ గ్రామాలలో అయేషా ఫాతిమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు, యువతులకు మంగళవారం రంగోలి పోటీలను నిర్వహించారు.గెలుపొందిన వారికి ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్య క్రమానికి మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అంద జేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ. మహిళలు పండగ సమయాల్లో వేసే ముగ్గులు, రంగవల్లులు సృజనాత్మకతను వెలికి రంగురంగుల రంగవల్లులతో మెదడు తేజస్సుగా మారుతుందని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల ద్వారా యువతులలో ఐకమత్యం పెరుగు తుందన్నారు.పోటీల్లో గ్రామానికి ముగ్గురు చొప్పున ఎన్నిక చేసి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆరేస్ మండల అధ్య క్షుడు భూంరెడ్డి, సర్పంచ్ కాశంసాయిలు,బిఆరెస్ నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## పద్మాశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**టైమ్స్ ఆఫ్ వార్త -బోధన్**

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆవిష్కరణ కార్యక్రమానికి మంగళవారం బోధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి విచ్చేశారు. శక్కర్ నగర్ లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాము, విష్ణువర్ధన్, సంఘ సభ్యులు దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**టైమ్స్ ఆఫ్ వార్త- సదాశివనగర్**

మండల కాలం పాటు కటోర అయ్యప్ప దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు సంక్రాంతి పర్వదినం మరో నాలుగైదు రోజుల్లో రానున్నడంతో మాల విరమణ చేసేందుకు గాను సదాశివ నగర్ మండలంలోని ఉత్తునూర్ అయ్యప్ప స్వాములు మంగళవారం వేదమంత్రాలు నడుమ ఇరు ముడులు కట్టుకొని అయ్యప్ప స్వామిని నిస్మరిస్తూ కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి చెంతకు బయలుదేరి వెళ్లారు.అంతకుముందు స్వాములు గణపతి హోమం,పడి పూజ,అన్నదానం,ప్రత్యేక పూజలు,అర్చనాలు,అభిషేకాలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు.గ్రామ పొలిమేరల స్వాముల కుటుంబీకులు గ్రామ పెద్దలు ప్రజలు సాగనంపారు

## నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



బోధన్ పట్టణంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టరీతిన వ్యవహారిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ బోధన్ కన్వీనర్ జునైద్ హైమద్ మంగళవారం బోధన్ మండల విద్యాధికారి నాగ్ నాథ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూనైద్ హైమద్ మాట్లాడుతూ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించడం లేదని కొన్ని పాఠశాలల్లో మూత్ర శాలలు సరిగా లేవని ఆరోపించారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలలో పదిహేను మంది విద్యార్థులకు కలిపి ఒక మూత్రశాల ఉండాలని కానీ వేల మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో కనీసం 15 మూత్రశాలలు కూడా లేవని ఆరోపించారు. నిబంధనలు పాటించని పాఠశాలల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

### నీల నాగరాజ్ ముదిరాజ్

### బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు




**టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ మాట్లాడుతూ రెండేళ్లుగా బోధనా ఫీజులు మంజూరు కాలేదని, గతేడాదికే 3250 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. రెండేళ్లుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, బోధనా ఫీజులు కలిపి 2022-23 విద్యా సంవత్సరం నాటికే సుమారు 3250 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఫీజుల విడుదలలో ఆలస్యం, అలాగే సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగులో ఉండడంతో విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. 2023-2024 సంవత్సరానికి చెల్లించాల్సిన 3250 కోట్లలో 1250 కోట్లకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు ట్రెజరీకి పంపి ఆరు నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ ఒక్క రూపాయి విడుదల కాలేదు. గత బకాయిలు ఈ విద్యా సంవత్సరం ఫీజులు కలుపుకొని మొత్తం సుమారు 5650 కోట్లకు చేరుకోనున్నాయి.బడుగు, బలహీన వర్గాల విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.సంతోష్, రాజేందర్, ప్రభాకర్, నవీన్ చారి, శ్రీధర్, కుమార్, దయాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు




బెల్లంపల్లి పట్టణంలో ఆకస్మిక తనిఖీలు
నెంబర్ ప్లేట్ లేని 25 బైక్ లు సీజ్,
20 ఇ-చలాన్స్, కేసులు నమోదు

**టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరిగిందని బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై డి రమేష్ తెలిపారు. మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ సూచనల మేరకు బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని కాల్ టెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై డి రమేష్, తాళ్ళగురిజలా ఎస్సై జి నరేష్ ల ఆధ్వర్యంలో బెల్లంపల్లి 2 టౌన్, తాళ్ళగురిజలా సిబ్బంది తో కలసి కాల్ టెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై డి రమేష్ మాట్లాడుతూ, వాహనాల తనిఖీలో ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై , ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరిగిందని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వాహనం ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ళగురిజలా ఎస్సై జి నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (10-01-24)FF_times of varha main (13-2).qxd 1/10/2024 7:15 AM Page 3



# నమ్మించి మోసం చేశారు

## మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్





**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

మరిపెడ మండలంలోని నవీన్ రావు గెస్ట్ హౌస్ లో నియోజక వర్గ స్థాయి కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మించి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. డోర్నకల్ నియోజక వర్గంలో టెండర్లు పూర్తైన 300 కోట్ల పనులకు ఆటంకం కలిగించకుండా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ పూర్వ అనుమతితోనే పనులను మంజూరు చేపట్టారన్నారు. నియోజక వర్గ ప్రజల పై నిజంగానికు ప్రేమ ఉంటే నిధులు లేవనే సాకుతో పనులను చేయకుండా ప్రజలను మోసం చేయొద్దని అన్నారు.మరిపెడ మండల కేంద్రంలో గత ప్రభుత్వం హయాంలో మంజూరు అయిన 100 పడకల ఆసుపత్రిని త్వరిత గతిన పూర్తి చేయం డన్నారు. నియోజక వర్గంలో 53 వేల ఓట్ల తేడాతో ఓటమి పాల వ్వడం తనను భాదను కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.లంబాడీల కు ఉన్న నా పైన ఉన్న వ్యతిరేకత తోనే ఓటమి పాలయ్యం అని వాపోయారు. ఈ ఓటమి మహా మహుల విజయం కాదని.. ఇది ప్రజల తీర్పు అని దానిని గౌరవిస్తున్నమన్నారు. ఇంతకు ముందు ఒక లెక్క.. ఇప్పుడొక లెక్క.. హామీలు అమలు చేయకుంటే ప్రజాక్షేత్రంలో ఆందోళనకు సిద్ధం అని అన్నారు. కార్యకర్తలు ఎం బయపడొద్దు.. నేను ఉన్న ఎవరికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

సదాశివనగర్ మండలంలోని మర్కల్ స్టేజి వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలను కళాశాల కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .తెలుగువారి సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ విద్యార్థుల వికాసానికి దోహదపడుతుందని,కళాశాలలో ప్రతి పండుగను విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందోత్సాహాలతో జరుపుకోవడం వారి అభ్యున్నతికి తార్కాణమని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి. రాధిక అన్నారు.కళాశాలలోని ఒక్కో గ్రూపు నుండి ఒక్కో ముగ్గును అందమైన రంగవల్లులుగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు చూపిన ప్రతిభ, సృజనాత్మకత అపూర్వమనీ,ఈ పోటీలలో ప్రథమ బహుమతి ఎంఎస్ డి ఎస్ తృతీయ సంవత్సరం విద్యార్థులు, ద్వితీయ బహుమతిని ఎంపీసీ తృతీయ సంవత్సరం విద్యార్థులు, తృతీయ బహుమతి బీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులు గెలుపొందారని,కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి. రేణుక,అకాడమిక్ కో-ఆర్డినేటర్ కే. వనజ, విద్యార్థులు పాల్గొని పండుగ వాతావరణాన్ని తలపించారని కళాశాల కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి ఆర్. ఉదయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో విలేకరి మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద**



బిచ్కుంద మండల రిపోర్టర్ గా జ్యోతి పత్రిక ,లోకల్ యాప్ పని చేస్తున్న లాలయ్య(45) మంగళవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందినారు. ఆయనకు భార్య కూతురు కొడుకు ఉన్నారు. ఆయన మృతి పై జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీ కాంతరావు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. బిచ్కుంద పత్రిక విలేకరులు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూ ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో క్విజ్ పోటీలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, సుభాష్ చంద్ర బోస్ ల జయంతి పురస్కరించుకొని క్రీడోత్సవాలలో భాగంగా చివరి రోజు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య రవీందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ యువతి యువకులు అందరూ ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల్లో ముదువుండాలని, స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ లను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, దేశ సేవలో,దేశానికి అపద వచ్చినప్పుడు యువత ముందు వరుసలో వుండాలన్నారు ఈ కార్యక్రమంలో ఎబివిపి జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు,నాయకులు సాయికుమార్,అమృత్ చారి, హరిక్రిష్ణ,రుషి,చందు,నరేష్, ప్రమోద్, సింహాద్రి,నరసింహ,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

మున్సిపల్ కార్మికులకు రావలసిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని ఇఫ్టూ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.బోధన్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్యరంగంలో,డోర్ టు డోర్,ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, ఎలక్ట్రికల్ వర్క్,కార్యాలయంలో వివిధ విభాగాలలో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులు,ఉద్యోగులకు 2023 నవంబర్, డిసెంబర్ నెలల వేతన బకాయిలు చెల్లించాలని, పీఆర్సి 7 నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించి ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైమద్ ను కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కమీషనర్ స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు మల్లేష్, కార్మిక ప్రతినిధులు సందీప్,సురేందర్,గంగాధర్,సాయిలు, భీమ్, సంజీవ్, లక్ష్మణ్, సైదమ్మ,శంకరమ్మ, లావణ్య మరియమ్మ, లక్ష్మి, గంగామణి,పోశవ్వ,సావిత్రి, శంకర్,పరమేష్,కార్మికులు పాల్గొన్నారు.

## ( ఎస్.ఎస్.ఎల్. ) డిగ్రీ కళాశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**విద్యార్థుల నుంచి పరీక్ష పీజులు అధికంగా వాసులు చేస్తున్న యాజమాన్యం**

**మమ్ముల మత్తులో తెలంగాణ యూనివర్సిటీ అధికారులు.**

**( ఏ.ఐ.ఎస్. బి. ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్..**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ మండలం సోమేశ్వరం గ్రామంల్లో ఉన్న ఎస్.ఎస్.ఎల్ ప్రైవెట్ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల నుంచి పరీక్ష పీజులు అధికంగా వాసులు చేస్తున్నారని (ఏఐఎస్‌బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలల్లో విద్యార్థులకూ సరిపడా తరగతి గదులు లేవు,విద్యార్థులకూ పరిశోధనలకు కావాల్సిన సైన్స్ ల్యాబ్స్ కూడ లేవు,కేవలం బోర్డులు మాత్రమే ఉన్నాయని ఆయన అన్నారు. విద్యార్థులకూ అందుబాటులో అధ్యాపకులు ఉండరు,కొద్ది మంది మాత్రమే అధ్యాపకులు వస్తారు,అదికూడా వారానికి ఒక సారి మాత్రమే వస్తారు.ఈ డిగ్రీ కళాశాల యాజమాన్యం తెలంగాణ యూనివర్సిటీ నిబంధనలు ఏ ఒకటి కూడ పాటించకుండా కొనసాగిస్తున్నారు. అందుకని వెంటనే ఈ ( ఎస్. ఎస్. ఎల్. ) డిగ్రీ కళాశాల గుర్తింపునూ రద్దుచేసి, ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులనూ పక్కనే ఉన్న ( ఎస్. ఆర్. ఎన్. కె. ) ప్రభుత్వ డిగ్రీ కళాశాలకూ తరలించాలని ఆయన తెలంగాణ యూనివర్సిటీ అధికారులనూ కోరారు.

## నిజామాబాద్ స్టార్ బాక్సర్ హుస్సాముద్దిన్‌కు అర్జున అవార్డు

**రాష్ట్రపతి ద్రౌపది మురుము చేతుల మీదుగా అందజేత**

**తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చిన తనయుడు**







**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఇంటర్నేషనల్ స్టార్ బాక్సర్ మహమ్మద్ హుసాముద్దీన్ కు అరుదైన అర్జున అవార్డు గౌరవం దక్కింది. వరుసగా అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించి ఖండాంతరాల్లో ఇందూరు జెండాను పాతిన హుస్సాముద్దీన్ యావత్ దేశ ప్రజల ఖ్యాతిని మరింత ఇనుమడింప చేశాడు. ఈ నేపథ్యంలో 2022 సంవత్సరంలో జోర్దార్ ఒమాన్ లో జరిగిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో 57 కేజీల వ్యక్తిగత శరీర బరువు కేటగిరీలో తలపడి బ్రాంజ్ మెడల్ సాధించాడు. అదే సంవత్సరం ఇంగ్లాండులోని బర్మింగం లో జరిగిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో సైతం బ్రాంజ్ మెడల్ సాధించాడు. దీంతో ఆయన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో తనదైన శైలిలో ప్రతిభ నైపుణ్యతలను ప్రదర్శించి వరుస విజయాలు సాధించడం పట్ల ప్రభుత్వం అరుదైన ప్రతిష్టాత్మక అర్జున అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపతి మురుము చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకున్నారు. ఇదిలా ఉండగా హుసాముద్దీన్ చిన్ననాటి నుంచి తండ్రి సంసాముద్దీన్ వద్ద ఓనమాలు నేర్చుకొని అంచలంచలుగా రాణించాడు. ఆయన బాక్సింగ్ క్రీడారంగ చరిత్రలో ఎన్నడూ ఓటమి ఎరగకుండా పతకాల పరంపరను కొనసాగించాడు. ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం చేస్తూ ఆర్మీ సర్వీసులో సైతం తనదైన శైలిలో పంచ్ పవర్ తో ప్రత్యర్థులను మట్టి కరిపించి పతకాన్ని సొంతం చేసుకున్న ఘనత హుసాముద్దీన్ కు ఉంది. స్వయంగా తండ్రి సంసాముద్దీన్ శిష్యరికంలో బాక్సింగ్ లోకి అరంగేట్రం చేసిన హుసాముద్దీన్ ప్రపంచ దేశాల్లో ముద్రను వేసుకోవడం యావత్ భారతదేశ ప్రజలు గర్వించదగ్గ విషయం. అయితే ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో హుసాముద్దీన్ తల్లిదండ్రులతోపాటు శ్రేయోభిలాషి, కుటుంబ సభ్యుడు, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ సైతం ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని అవార్డు గ్రహీతను ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ జన్మదిన వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి**

మలి దశ తెలంగాణ ఉద్యమ కవి, ప్రజా వాగ్దేయకారుడు, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో జిల్లా నృత్య కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, మిఠాయిలు పంపిణీ చేసి, సంబరాలు నిర్వహించారు. అనంతరం జాతీయ స్థాయి జానపద కళాకారుడు దమ్మాల శ్రీనివాస్, సీనియర్ కొరియో గ్రాఫర్ ఉప్పులేటి నరేష్, జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షుడు రాకం సంతోష్ లు మాట్లాడుతూ, మలి దశ తెలంగాణ ఉద్యమంలో అట్టడుడుగు ప్రజలను చైతన్యం చేసిన ఉద్యమ ప్రజా వాగ్గేయ కారుడు మిట్టపెల్లి సురేందర్ అని, ప్రజా సమస్యలపై తన కలం, గళం తో ఉద్యమించిన ప్రజా కవి అని కొనియాడారు. తన అట పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని పల్లె పల్లెకు చేర్చాడని, అనునిత్యం ప్రజల కోసం తన పాటను అంకితం చేసిన గొప్ప ప్రజా కవి అని తెలిపారు. సామాజిక అంశాలపై తన పాటలతో, రచనలతో ప్రజలను చైతన్య పర్చిన ప్రజా కవి మిట్టపెల్లి సురేందర్ జన్మదిన వేడుకలను దివ్యాంగుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాన్స్ మాస్టర్లు రిథమ్ సది, ఉడుత సాగర్, ఎర్రవేని రమేష్, విజయ్, రంజిత్, చింతనిప్పుల అరుణ్ సాయి తదితరులు పాల్గోన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును స్వీకరిస్తున్నాం




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

బిల్కెస్ భాను కేసు విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని మేము స్వీకరిస్తున్నామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్గాం సుజాత అన్నారు. ఈ సందర్భంగా నాందేడ్ వాడాలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సుజాత మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో అని చెప్పిన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిందితులకు బేల్ ఇచ్చి సన్మానాలు చేసి గణనీయంగా ఆహ్వానించిన విషయం మనందరికీ తెలిసిందే కానీ సుప్రీంకోర్టు నిందితులతో పాటు ప్రధాని అయిన మోడీకి కూడా చెంపపెట్టు లాంటి తీర్పుఇవ్వడం జరిగిందన్నారు.ఇలాంటి దాడులకు,హత్యలకు, హత్యాచారాలకు పాల్పడుతున్న నిందితులకు మళ్లీ ఇతర మహిళలపై కానీ ఇతర కుటుంబాలపై కానీ దాడులు చేయాలంటే వణుకు పుట్టే విధంగా తీర్పు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ఐద్వా ఆల్ ఇండియా నాయకురాలు అయిన సుభాషిని అలీ, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ నిర్మించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ మహిళా విభాగ చీఫ్ గెస్ట్ గా జాతీయ ఉద్యమ నాయకురాలిగా పనిచేసిన కెప్టెన్ లక్ష్మీ సేహెగల్ కుమార్తె కామ్రేడ్ సుభాషిని ఆలీ ముఖ్య పాత్ర వహించి పిటీషన్ వేసి సంవత్సరన్నర కాలం పోరాటం చేశారని తెలిపారు. మహిళలపై ప్రత్యేక దృష్టి పెట్టి భరోసానిచ్చిన సుప్రీంకోర్టుకు, సుభాషనీ అలీకి ఐద్వా నిజామాబాద్ జిల్లా కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఏ. అనిత,జిల్లా ఉపాధ్యక్షులు కే. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
10-01-2024



# బాలకార్మికులచే పని చేయిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




బాలకార్మికులచే పని చేయించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్-10, బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా సంక్షేమశాఖ అధికారి కె చిన్నయ్య, బాలల పరిరక్షణ సమితి చైర్మన్ వాహిద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల సంక్షేమం, రక్షణ, పునరావాసంపై అధికారులు సమన్వయంతో పని చేయాలని, బాలకార్మిక వ్యవస్థ సంపూర్ణంగా నిర్మూలించే దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆపరేషన్ స్మైల్-10లో భాగంగా ఈ నెల 1 నుండి 31వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా రైస్ మిల్లులు, భవన నిర్మాణ ప్రదేశాలు, ఇటుక బట్టీలు, గ్లాస్ కటింగ్ ప్రదేశాలు, వ్యాపార సంస్థలు, సముదాయాలను తరుచూ పర్యవేక్షిస్తూ బాల కార్మికులను, భిక్షాటనలో ఉండే పిల్లలను క్యాటగిరీల వారిగా గుర్తించాలని, వారి రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ వారి వయస్సుల ప్రకారం ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ పాఠశాలలో చేర్పించాలని, బాలల పరిరక్షణ కేంద్రాలలో అప్పగించాలని తెలిపారు. బాల కార్మికులచే పని చేయిస్తున్న సంస్థలు, యజమానులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఆపరేషన్ స్మైల్ ద్వారా బాలల సుస్థిర అభివృద్ధి కోసం శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. బాలల పరిరక్షణ కేంద్రాలు, హాట్స్పాట్స్లో పర్యవేక్షించడం ద్వారా జైపూర్ డివిజన్లో 1, బెల్లంపల్లిలో 1, మంచిర్యాలలో 3 మంది పిల్లలను గుర్తించడం జరిగిందని, వారికి తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో కేంద్రాలు, స్వయం సహాయక సంఘాల సభ్యుల సమన్వయంతో బాలకార్మికుల రక్షణకు కృషి చేయాలని తెలిపారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా భ్రూణహత్యలు నివారించి ఆడపిల్లలను రక్షించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గర్భిణులు ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునేలా వివరించాలని, తద్వారా జనభా లింగ నిష్పత్తిలో ఆడపిల్లల శాతం పెరిగేలా కృషి చేయాలని, ఆ దిశగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామపంచాయతీల వారిగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో సెమినార్లు, పోటీ పరీక్షలు నిర్వహించడం, గోడవ్రాతలు వ్రాయడం, ప్రతిజ్ఞ చేయించడం, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులకు న్యూట్రిషన్ కిట్లు అందించడం, బాల్య వివాహాలు లేని గ్రామాలకు ప్రోత్సాహకాలు అందించడం, బ్యానర్లు, ఫ్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి శాఖ వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఆపరేషన్ స్మైల్-10, బేటి బచావో బేటి పడావో కార్యక్రమాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, బాలల సంరక్షణ అధికారి ఆనంద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, పోలీసు శాఖ అధికారులు, సిడిపిఓలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో బాపునగర్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







ఆయుష్ శాఖ ఆద్వర్యంలో బాపునగర్ గ్రామంలో మంగళవారం ఎడపల్లి ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల డాక్టర్ వెంకటేష్ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయుర్వేద వైద్యుడు డా.వెంకటేష్ మాట్లాడుతూ...ఆయుర్వేద వైద్యంలో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కార మార్గాలున్నాయని, ప్రజలందరూ ఆయుర్వేద మందులను విరివిగా వాడాలని కోరారు. గతంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడం జరిగిందని వారి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు తెలపడం జరిగిందని అన్నారు. అలాగే యోగా,ఆహార నియమాలు పాటించాలని ప్రజలకు వివ రించామన్నారు. ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి బీపీ,షుగర్ టెస్టులు చేసి, కీళ్ళ నొప్పులు, గ్యాస్ ట్రబుల్స్, ఇమ్యూనిటీ పెంచే మందులు, జలుబు, దగ్గు,జ్వరం,వైరల్ ఫీవర్స్, నడుం నొప్పి, తల నొప్పి, కీళ్ళ వాతము, చర్మవ్యాదులు తదితర వ్యాదులకు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్పి శైలజ,సెక్రటరీ స్వర్ణలత,రమేష్,అంగన్వాడీ టీచర్ లలిత, ఆశవర్కర్ రంగమ్మ, జిపి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## శత శాతం లబ్దిదారులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి

**కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి అశ్వని శ్రీవాస్తవ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శత శాతం లబ్దిదారులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి అశ్వని శ్రీవాస్తవ అన్నారు. మంగళవారం ఇందల్వాయి మండలం, అన్సాన్ పల్లి గ్రామంలో కొనసాగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు భాగస్వాములయ్యారు. కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి అశ్వని శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా విచ్చేయగా, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, ఎల్ డిఎం శ్రీనివాస రావ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి అశ్వని శ్రీవాస్తవ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వంద శాతం లబ్ధిదారులకు అందించాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అర్హులై సంక్షేమ పథకాలు లబ్ధి పొందని వారు ఉండకూడదనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాల గురించి అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పట్టణ మరియు గ్రామగ్రామాన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు మౌలిక సదుపాయాలైన పారిశుద్ధ్యం, ఆర్థిక సహాయం, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు, పక్కా ఇండ్లు, ఆహార భద్రత, పౌష్టికాహారం, వైద్యం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అర్హులైన లబ్ధిదారులు వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలనే అకుంఠిత దీక్షతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందిన వారిచే సభలో వారి అనుభవాలను, అనుభూతులను స్వయంగా వివరింపజేశారు. ప్రస్తుతం సంకల్ప యాత్ర ద్వారా మీ ముంగిటకు వచ్చిన అధికారులకు నేరుగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఇప్పటికే కేంద్ర పథకాల ద్వారా ప్రయోజనం పొందిన పలువురు లబ్ధిదారులతో మాట్లాడించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాలలో యంపీడిఓ శ్రీరాములు, సర్పంచ్, డియల్ పిఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల్ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కండ్గావ్ గ్రామంలో శ్రీరాముని అక్షింతల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త -బోధన్

బోధన్ మండలంలోని ఖండ్గావ్ గ్రామంలో అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతలను గ్రామస్థుల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించి గ్రామంలోని హనుమాన్ మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి శ్రీ రాముని పూజిత అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,

## ఏ.సి.పి. కిరణ్ కుమార్ సార్ ప్రత్యేక దృష్టి సారించడం వలనే కదిలీలన అధికార యంత్రాంగం

**ఇలాంటి అధికారులు సమాజంలో ఉండడం వలనే ప్రజలకు అధికార వ్యవస్థపై నమ్మకం ఉంది**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




ఇటుక బట్టీల్లో చిన్నపిల్లలను పని చేస్తున్నారనే వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం గమనించిన బోధన్ ఏసిపి కిరణ్ కుమార్ సంబంధిత శాఖ అధి కారులకు ఫోన్ కాల్ ద్వారా సమా చారం ఇచ్చి తక్షణమే ఇటుక బట్టీలపై చర్యలు తీసు కోవాలని ఆదేశాలు జారీ చేయగా,ఏసీపి ఆదేశానుసారం సంబంధిత శాఖలకు చెందిన అధికారులు మరియు రుద్రూర్ ఎస్సై రాయపూర్ గ్రామంలోని ఇటుక బట్టీల వద్దకు వెళ్లడం జరిగింది. ఏసీపీ పరిధిలో గల పోలీస్ స్టేషన్లో సార్ మాకు ఇక్కడ న్యాయం జరగడం లేదని,ఎవరైనా బోధన్ ఎసిపి కిరణ్ కుమార్ దగ్గరికి వెళ్లి సహాయం కోరితే కాదని చెప్పకుండా సాయం చేసే దయా హృదయం కలిగి,పేద ప్రజలను ఎల్లవేళల ఆదుకునే మంచి అధికారి బోధన్ ఏసీపి కిరణ్ కుమార్ అని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇలాంటి అధికారులు సమాజంలో ఉండడం వలనే ప్రజలకు అధికార వ్యవస్థపై నమ్మకం ఉందని,ఎల్లవేళలా న్యాయం చేసే దిశగా పనిచేసే ఏసీపి కిరణ్ కుమార్ ని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. తక్షణమే ఇటుక బట్టీలపై చర్యలు తీసుకున్న ఏసీపి కిరణ్ కుమార్ కి స్థానిక ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## రామకృష్ణాపూర్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**సరైన పత్రాలు లేని 13 వాహనాలు సీజ్**

**42 ఈ చలాన్లు,1 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు**

**మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి**



టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి:

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు పట్టణంలోని ప్రధాన కూడలిలు, క్యాతనపల్లి రైల్వే గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ధృవీకరణ పత్రాలు లేని వాహనాల,డ్రైవింగ్ లైసెన్స్ లేని, ఇన్సూరెన్స్ లేని,నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించి, రోడ్డు భద్రత నియమాలు,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు,లైసెన్సులు,ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం,మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వాహన పత్రాలు కలిగి ఉండి,హెల్మెట్ ధరించిన వాహనదారులను సిఐ మహేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్,మందమర్రి ఎస్సై పి చంద్రకుమార్, కాసీపేట ఎస్సై గంగారం,దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల




టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2024- 25 విద్యా సంవత్సరం కోసం ఆరు నుంచి పదవ తరగతిలో ప్రవేశ నోటిఫికేషన్ విడుదలైనట్లు కొత్త బాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పకీరయ్య మంగళవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. విద్యార్థులు జనవరి 12వ తేదీ నుంచి ఫిబ్రవరి 22వ తేదీ వరకు దరఖాస్తు చేయవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి హాల్ టికెట్లు పొందవచ్చని,అదే నెలలో ఏడో తేదీన పరీక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఓసి విద్యార్థులు 200 రూపాయలు, మిగతా విద్యార్థులు 125 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఫిఫ్త్ క్లాస్ బోనాఫైడ్ పాస్పోర్ట్ సైజ్ ఒక ఫోటో,వైట్ పేపర్ పై స్టూడెంట్ సిగ్నేచర్ తీసుకొని మీ సేవకు వెళ్లి దరఖాస్తు సమర్పించుకోవాలని ఆయన సూచించారు.

## సిఏ ఫలితాలలో సత్తా చాటిన నవ్యశ్రీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఇటీవల విడుదలైన చార్టెడ్ అకౌంట్ (సిఏ) ఫలితాలలో పట్టణానికి చెందిన యువతి వీరవేణి నవ్యశ్రీ సత్తా చాటింది. సింగరేణి కార్మికుడు వీరవేణి రాజయ్య, మంగ దంపతుల కుమార్తె నవ్యశ్రీ సీఏ లో అత్యున్నత ప్రతిభ కనబర్చి, ఉత్తీర్ణత సాధించింది. పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించి, అనంతరం హైదరాబాద్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, సిఏ గ్రూప్ 1లో విజయం సాధించి, సిఏ గ్రూప్ 2లో స్వల్ప మార్కులతో ఉత్తీర్ణురాలు కాలేకపోయింది. మరల అకుంఠిత దీక్షతో, మరల ప్రయత్నం చేసి, సిఏ గ్రూప్ 2 లో సైతం అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి, కన్న తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు, పట్టణానికి మంచి పేరు తీసుకువచ్చింది. నవ్యశ్రీ సిఏ ఉత్తీర్ణత సాధించడంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆమెకు అభినందనలు తెలిపారు.

## కృత్రిమ కాళ్ళు అందజేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజక వర్గం ఎల్లారెడ్డి మండల కేంద్రం పరదిలోని 9వ వార్డుకు చెందిన నాగరాజ్ ప్రమాధవ శాత్తు రెండు కాళ్ళు కోల్పోయారు. గత కొన్ని రోజులు క్రితం ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గ పర్యటనకు వెళ్ళినప్పుడు నాగరాజు కాళ్లు లేక అతని తోపుదు బండి సరిగ్గా లేక దీన స్థితిలో అతని చూసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే అతనికి ఎలాగైనా కృత్రిమ కాళ్ళు ఇప్పిస్తానని చెప్పి హామీ ఇచ్చారు. అతి తక్కువ రోజుల్లోనే ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం అతనికి కృత్రిమ కాళ్లు అందజేశారు.

## జనవరి 11 ఓపెన్ టెన్త్ దరఖాస్తుకు చివరి తేదీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఓపెన్ అడ్మిషన్లకు చివరి అవకాశం జనవరి 9వ తారీకు నుండి 11 వ తారీకు వరకు పదవ తరగతి,ఇంటర్మీడియట్ లలో అడ్మిషన్లు పొందుటకు చివరి అవకాశం కల్పిస్తూ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంజిల్లా కోఆర్డినేటర్ తుల రవీందర్ మంగళవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరానికి ఇదే చివరి అవకాశం అని తెలియజేస్తూ,ఈ అవకాశాన్ని ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.


# మహిళలు జీవనోపాధులను పెంపొందించాలి

## ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి : డిఆర్డిఏ-సెర్ప్ ఏపీడి గొట్టే శ్రీనివాస్



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:
మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి జీవనోపాదులు పెంపొందించుటకు కృషి చేయాలని డిఆర్డిఏ-సెర్ప్ ఏపీడి గొట్టే శ్రీనివాస్ సూచించారు. మంగళ వారం మండల కేంద్రంలోని గల పేదరిక నిర్మూలన సంస్థ మండల కార్యాలయంలో వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల ప్రతినిధులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, గ్రామ ఐక్య సంఘాల ద్వారా అందించే సామాజిక పెట్టుబడి నిధులతో మహిళలు ఎస్విఈపి, ఫామ్, నాన్ ఫామ్ విభాగాల కింద ఆదాయ అభివృద్ధి కార్యక్ర మాలను నెలకొల్పి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. గ్రామ ఐక్య సంఘాల ప్రతినిధులు బాధ్యతగా విధులను నిర్వర్తిస్తూ సిబ్బంది సలహాలు సూచనల మేరకు వివోఏల సమన్వయ సహకారంతో సంస్థలను బలోపేతం చేయుట కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఏబీఎన్ వీర్ల వేణు, సీసీలు గోలి కొమరయ్య, రమేష్, పెండ్లి సంపత్, సునావత్ స్వామి, సునీల్, ఎమ్మెస్ ప్రతినిధులు సమావేశ అధ్యక్షురాలు రజిత, శ్రావణి, పల్లవి, సునీత, ఎమ్మెస్ అసిస్టెంట్ రేవతి, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు ఎండి భాను, బొంతల మౌనిక, లక్ష్మీ, అనిత, జ్యోతి, పూషమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.
మంగళవారం రోజు బిచ్కుంద మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు.'ప్రజాపాలన'లో అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ప్రజలలో విపరీతమైన ఆదరణ లభించిందని అన్నారు.ప్రభుత్వానికి వస్తున్న ఈ ఆదరణ చూసి ఓర్వలేక పనిగట్టుకొని కొందరు అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నారని అటువంటి వాటిని నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం గ్యారెంటీలకు వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తుని క్షుణ్ణంగా పరిశీలిస్తామని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు.అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో, ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు ఎంపీపీ అశోక్ పటేల్, జెడ్పిటిసి రాజు, సొసైటీ చైర్మన్ బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున అప్ప, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ,మాజీ మండల అధ్యక్షులు నాగనాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాధర్, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు..

# వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



వైద్య శాఖ అధికారులు విధి నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.మంగళవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. వైద్యశాఖ ప్రగతి నిర్వహణ తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ అధికారులు విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పనిచేయాలని నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.తొలుత తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో నిర్వహిస్తున్న వైద్య శాఖ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గూడూరు, గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 30 పడకల ఆసుపత్రులుగా తమ పరిధిలో ఉన్నాయని జిల్లా వైద్య విధాన పరిషత్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకటరాములు తెలిపారు.తొర్రూరు మరిపెడ ఆసుపత్రుల్లో కూడా తమ పరిధిలోకి రానున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం మెడికల్ కళాశాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సర్వేనెంబర్ 551 లో 30 ఎకరాల్లో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు 150 మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం పూర్తవగా రెండవ సంవత్సరం నిర్వహణ కొనసాగుతుందన్నారు.విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని పత్తిపాక లో హాస్టల్ వసతి కల్పించినట్టు తెలిపారు మొత్తంగా 145 మంది సిబ్బంది తో మెడికల్ కళాశాల నిర్వాహన కొనసాగుతున్నట్లు తెలియజేశారు.ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి నిర్వహణ తీర్ను పర్యవేక్షకులు శ్రీనివాస్ వివరిస్తూ 100 పడకలతో కొనసాగుతున్న ఏరియా ఆసుపత్రిని 330 బెడ్స్ తో రోగులకు అందుబాటులోకి తెచ్చామన్నారు.అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో తెలంగాణ దయాగ్నస్టిక్ వాబ్, రేడియాలజీ వంటి ల్యాబ్ లతో సేవలు మరింత పెరిగినట్లు కలెక్టర్కు వివరించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరును డాక్టర్ అంబరీష వివరిస్తూ జిల్లాలో 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నట్లు మరో మూడు అదనంగా చేపట్టినట్లు తెలిపారు రెండు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఉండగా 173 సబ్ సెంటర్లు ఉన్నాయని 139 హెల్త్ వెల్నెస్ సెంటర్స్ ఉన్నాయన్నారు.టిబి వ్యాధులపై ప్రజలకు అవగాహన పెంచాలని మలేరియా ఫైలేరియా డెంగ్యూ కేసులు నమోదవ్వకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్య విధాన పరిషత్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకట రాములు, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పలువురు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# చిర్రకుంట పాల డైరీ సొసైటీ అధ్యక్షుడిగా సంఘ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
మండలంలోని చిర్రకుంట గ్రామ పంచాయతీలోని పాడి రైతుల సొసైటీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన సంఘ కుమార్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా అధ్యక్షుడు పెంట రమేష్ యాదవ్, రాష్ట్ర కో కన్వీనర్ వీరమల్ల రాజయ్య లు మాట్లాడుతూ, జిల్లాలోని విజయ డైరీ కి పాలు పోస్తున్న చిర్రకుంట గ్రామపంచాయతీ పాడి రైతులు సొసైటీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఈ సొసైటీ ఎన్నికల్లో సంఘ కుమార్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా వారు కుమార్ ను శాలువతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 25 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం
25 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో, రైస్ మిల్లర్లు, అధికారులతో ఖరీఫ్ 2022-23 సీజన్ కు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ఎఫ్.సి.ఐ కి 182790 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 171754.900 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ అందించగా,ఇంకనూ 11035.122 మెట్రిక్ టన్నులు అందజేయాల్సి ఉందన్నారు.బాకీ ఉన్న బియ్యాన్ని జనవరి 25 గడువు లోగా ఎఫ్.సి.ఐ. కి డెలివరీ చేయాలని ఆదేశించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ అప్పగించే విషయంలో రైస్ మిల్లర్ల వారిగా,ఎంత కేటాయింపు, ఇప్పటికి అందజేసింది,ఇంకనూ అందజేయాల్సిన దానిపై సమీక్షించారు. రోజూవారి లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ మేరకు కార్యాచరణ చేయాలన్నారు. ఎఫ్సిఐ కి మనమే సిఎంఆర్ కోటా తీసుకొని,అట్టి లక్ష్యాన్ని సాధించక పోతే ఇబ్బందులు ఎదుర వుతాయన్నారు. లక్ష్యం చేరుకోకపోతే,వచ్చే సంవత్సర కేటాయింపు తగ్గుతుందన్నారు. సిఎంఆర్ రైస్ అందజేతకు ఇక గడువు పొడిగింపు ఉండబోదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంత త్వరగా సిఎంఆర్ రైస్ అందజేస్తే అంత మంచిదని ఆయన అన్నారు. సీఎంఆర్ రైస్ డెలివరీ పై లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారిణి శ్రీలత,ఎఫ్సిఐ డివిజనల్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్,జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

## ప్రజావాణికి కదిలిన కార్మికులు



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి
సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) పిలుపులో భాగంగా హైదరాబాద్ లోని ప్రజావాణిలో కాంట్రాక్ట్ కార్మికులు 11డివిజన్లోని కాంట్రాక్ట్ కార్మికులు వ్యక్తిగతంగా దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి మధు లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జిఓ లను విడుదల చేసి, సంవత్సరాలు గడుస్తున్న నేటికీ వాటిని గెజిట్ చేయకుండా, కాలయాపన చేస్తుందని, దీంతో కాంట్రాక్ట్ కార్మికులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక ఇచ్చిన జిఓ లు అమలు కాక కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసిన జిఓ నెంబర్ 22ను గెజిట్ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులు ప్రజావాణిలో వ్యక్తిగత దరఖాస్తులను చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర హైకోర్టు సైతం కనీస వేతనాల జిఓ లను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసిన, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. కార్మికులు ఎంతో నమ్మకంతో గత ప్రభుత్వాన్ని గద్దె దించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం దానిని గుర్తించి, కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు.

# నిరుపేదలకు కంటి వెలుగు ప్రసాదించిన గర్మిళ్ల లయన్స్ క్లబ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గర్మిళ్ల లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 46 మంది నిరుపేదలకు కంటి ఆపరేషన్ చేసి, కంటి చూపును ప్రసాదించి,నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపారు. జనవరి 4న మంచిర్యాలలోని నారాయణ ఉన్నత పాఠశాలలో ఉచిత నేత్ర వైద్యం శిబిరం నిర్వహించి, రెండు విడుతలగా మొత్తం 46 మంది పేదలకు రేకుర్తి కంటి ఆసుపత్రిలో వైద్యులు విజయ వంతంగా ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్ చేయించుకున్న వారు తిరిగి మంగళవారం మంచిర్యాలకు చేరుకున్న సందర్భంగా గర్మిళ్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మోదుంపూరం వెంకటేశ్వర్లు, డైరెక్టర్ గాజుల ముఖేష్ గౌడ్,జోన చైర్ పర్సన్ సద్దనపు రామచందర్లు ఆపరేషన్ చేయించుకున్న వారిని ఆప్యాయంగా పలకరించి,వారి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గర్మిళ్ల లయన్స్ క్లబ్ ఇలాంటి ఉచిత నేత్ర వైద్య శిబిరాలను విస్తృతంగా ఏర్పాటు చేస్తూ,మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సదుపాయం అందిస్తుందని తెలిపారు.లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను అందరు వినియోగించుకోవాలని,తద్వారా జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఆపరేషన్ చేయించుకున్న వారు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని,తమలాంటి నిరుపేదల కలలో వెలుగు నింపి,జీవితాన్ని ఆనందమయం చేసుకోవడంలో తోడ్పడుతున్న గర్మిళ్ల లయన్స్ క్లబ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బల్లు శంకర్ లింగం,సభ్యులు వేముల ప్రవీణ్, క్లబ్ ఐ క్యాంపు వాలంటీర్ తిరుపతి,నారాయణ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట కామారెడ్డి

రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కామారెడ్డి నియోజక వర్గం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను బుధవారం అందజేస్తారని తహసీల్దార్ అనిల్ కుమార్ పత్రిక ప్రకటనలో మంగళవారం తెలిపారు. మండలంలోని కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులు బుదవారం ఉదయం పది గంటలకు రైతు వేదిక భవనంలో హాజరు కావాలని కోరారు.

# ఏఆర్పీ క్యాంప్‌లో ఇంటిటికి రాముని అక్షింతల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రామజన్మభూమి అయోధ్యలో రామమందిర్ నిర్మాణం పనులు పూర్తి చేసుకొని,రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో నిర్మించబడుతున్న భవ్య,దివ్య బల రాముడి విగ్రహప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజాఅక్షింతలు దేశం మొత్తం ఇంటింటికి అందించడమే లక్ష్యంగా అయోధ్య రామ అక్షింతలు వితరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ లో కొనసా గుతుంది.ఈమేరకు విహెచ్పి, బీజేపీ, పతంజలి యోగ కేంద్రం సభ్యులు తదితరులు అక్షింతలు పంపిణీ చేశారు. ఇంటింటికి తిరుగుతూ అక్షింతలు వితరణ చేశారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో అక్షింతలను స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈనెల22 న నిర్వహించాల్సిన కార్యక్రమాలు వివరించారు.ఈ సంద



ర్భంగా పలువురు మాట్లా డుతూ.దాదాపు 500 సంవత్సరాల హిందువుల కల రామ జన్మభూమి అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి చేసుకునిఈ నెల 22న ప్రారంభోత్సవం సందర్భంగా కల నెర వేరుతున్న శుభ సందర్భంగా ప్రజ లందరూ పండుగ చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్య క్రమంలో బలరాం, మల్కా స్వామి, జ్యోతి, రామాలయం కమిటీ ప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, రాంగోపాల్, ఆశన్న, భాగయ్య, శ్రీనివాస్, నర్సింలు, నరేందర్, ప్రవీణ్, జితేందర్,తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 10-01-2024



# విద్యుత్ కనెక్షన్లు లేని గృహాలకు కనెక్షన్లు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



విద్యుత్ కనెక్షన్లు లేని గృహాలకు కనెక్షన్లు ఇచ్చేలా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ అధికారులతో గృహజ్యోతి, మిషన్ భగీరథ, గిరివికాసం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లను విద్యుత్ కనెక్షన్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన అభయహస్తం క్రింద దరఖాస్తుల స్వీకరణ చేసినట్లు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల్లో కొన్నింటికి విద్యుత్ సర్వీస్ మీటర్ నెంబర్ పొందుపర్చలేదని తెలిపారు. సర్వీస్ కనెక్షన్ పొందుపర్చక పోవడానికి కారణాలు విశ్లేషించాలన్నారు. ఒకే ఇంటిపై రెండు కనెక్షన్లు ఉన్నవా, విద్యుత్ కనెక్షన్ తీసుకోలేదా, కనెక్షన్ తీసుకొని ఏ కారణం చేతనైన మీటర్ రద్దు అయిందా కారణాలు తెలుసుకోవాలన్నారు. బ్లాంక్ దరఖాస్తులపై సదరు దరఖాస్తుదారులతో మాట్లాడి తగుచర్యలు తీసుకోవాలన్నారు. బిల్ స్టాప్ కనెక్షన్ల విషయమై, వినియోగదారులతో సెటిల్ చేసుకొని, క్రొత్త మీటర్ కు దరఖాస్తు చేయించాలన్నారు. ఇంటి నెంబర్ ఉండి, ఇల్లు పేరు తండ్రి, కుటుంబీకుల పేరుతో ఉన్న కారణంగా మీటర్లు ఇవ్వనిచోట, వెంటనే మీటర్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ క్రింద సత్తుపల్లి పట్టణ ప్రాంతానికి తొగుట నుండి నీటి సరఫరా ఉండగా, రామచంద్రపురం, గందుగులపల్లి ల వద్ద సంప్ లు ఉండగా, విద్యుత్ సమస్యల కారణంగా త్రాగునీటి సరఫరాపై ఇబ్బందులు ఉన్నాయన్నారు. చింతకాని, చిన్నమండవ, జాలిముడి, జమలాపురం సీపీడబ్ల్యూ పథకాలను పునరుద్ధరణకు విద్యుత్ చార్జీల ఏరియర్స్ పై తగుచర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, మిషన్ భగీరథ అధికారులు జాయింట్ తనిఖీలు చేసి, సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గిరివికాసం క్రింద జిల్లాలో 271 యూనిట్లకు విద్యుత్ కనెక్షన్ల కొరకు ఫీ చెల్లించగా, 261 కనెక్షన్లు ఇచ్చినట్లు, మిగతా కనెక్షన్లు వెంటనే ఇవ్వాలన్నారు. జిల్లాలో 67 పాఠశాలలకు విద్యుత్ కనెక్షన్లు లేనట్లు, అట్టి పాఠశాలలు సందర్శించి,త్వరితగతిన విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. జిల్లాలో 958 అంగన్వాడీ కేంద్రాలకు స్వంత భవనాలు ఉండగా, 236 కేంద్రాలకు విద్యుత్ మీటర్లు ఉన్నట్లు, మిగతా కేంద్రాలకు వారం రోజులలోపు విద్యుత్ మీటర్లు అమర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 500 పాఠశాలలకు సోలార్ ప్యానెళ్ళు ఉన్నట్లు, వాటిని ర్యాండంగా పరిశీలించి, పని చేయుచున్నావా,నెట్ మీటర్ బిల్లింగ్ అవుతుందా నివేదిక సమర్పించాలన్నారు.హై బిల్లింగ్, అబ్ నార్మల్ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలో క్రొత్తగా 56 హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం చేస్తున్నట్లు, ఇప్పటికి 14 చోట్ల విద్యుత్ మీటర్ల కొరకు అప్లై చేయగా, 11 చోట్ల మంజూర యినట్లు,మిగతా చోట్ల ఆరోగ్య శాఖవారికి అవగాహన కల్పించి,త్వరితగతిన విద్యుత్ మీటర్లు అమర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఇ కె.రమేష్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ,మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, డిఇ లు బాబురావు, రామారావు, కృష్ణ, నాగేశ్వరరావు, రాములు, ఎస్ఏఓ శ్రీధర్, ఏఇలు పాల్గొన్నారు.

# డాటా నమోదు ఏ చిన్న పొరపాట్లు లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

డాటా నమోదు, ఏ చిన్న పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, ఖమ్మం రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో చేపడుతున్న డాటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ని దరఖాస్తులు ప్రజాపాలన పోర్టల్ లో నమోదు చేసింది, ఏమైనా సందేహాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్, ఆధార్ కార్డు నెంబర్లు జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఫిజికల్ దరఖాస్తులో ఉన్న వివరాలు సరితూగాలన్నారు. డాటా ఎంట్రీ నివేదిక ను ప్రత్యేక అధికారులు ర్యాండంగా సూపర్ చెక్ చేయాలని, డాటా ఎంట్రీపై పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. పరిశీలనలో దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు సూచించిన ప్రదేశంలో మాత్రమే నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

# మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన నవ జీవన ప్రియ



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ దంపతుల కూతురు నవ జీవన ప్రియ (దొంతు ప్రియాంక) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. మంగళవారం నవ జీవన ప్రియ మరణాంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రియ మాట్లాడుతూ తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు నేర్పిన సామాజిక బాధ్యత,అభ్యుదయ భావాలు,ఆదర్శాల స్ఫూర్తితో జీవించి ఉన్నప్పుడే కాదు చని పోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశానని అన్నారు.చనిపోయిన తర్వాత మన శరీరం నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరి శోధనలకు ఉపయోగపడటం భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందని అన్నారు.27 సంవ త్సరాల చిన్న వయస్సులోనే ఉన్నతంగా ఆలోచించి శరీరాన్ని దానం చేసిన ప్రియను మమత మెడికల్ కాలేజీ డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ గుడి మెట్ల రజిత,డాక్టర్ ఉదయ్,డాక్టర్ కల్పన ఎడ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సాలూర లో మొబైల్ లో మట్కా ఆట...

టైమ్స్ ఆఫ్ వార్త ı బాన్సువాడ:

ఆన్లైన్లో మట్కా సాలురా గ్రామానికి చెందిన ఓ మైనారిటీ నాయకుడు,సాలురా గ్రామానికి చెందిన ఓ మహా రాజ్ మొబైల్ ఫోన్లో గత కొద్ది నెలలుగా మట్కా తీసుకుంటున్నారనే విమర్శలు సర్వత్రం వినపడుతున్నాయి.మొబైల్ ఫోన్లో మట్కా తీసుకున్నట్టు వస్తున్న విమర్శలు నిజమైన లేక ఆరో పణలు మాత్రమేనా సంబంధిత శాఖ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి మొబైల్ ఫోన్లో మట్కా తీసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నిర్ణీత గడువులోగా సిఎంఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో రైస్ మిల్లర్లకు కేటాయించిన సిఎంఆర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్ తో కలిసి పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సిఎంఆర్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2022-23 వానాకాలం సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను ఈ నెల 31వ తేదీ లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రబీలో 45 వేల మెట్రిక్ టన్నులు, ఖరీఫ్లో 34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత సిఎంఆర్ పంపించవలసి ఉందని, త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిల్లులకు చేరుకొని మర పట్టించిన ధాన్యాన్ని సిఎంఆర్ డెలివరీస్ క్రింద భారత ఆహార సంస్థకు ఇవ్వవలసిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని తెలిపారు.జిల్లాల వారిగా మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా తప్పనిసరిగా మిల్లింగ్ చేసి సకాలంలో పంపించాలని తెలిపారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేసి రోజువారి లక్ష్యాలను పూర్తి చేయాలని, 20 రోజులు ఎలాంటి సెలవులు లేకుండా పూర్తి సమయం మిల్లులు నడిపించాలని తెలిపారు. రైస్ మిల్లులలో సిఎంఆర్ పెండింగ్ ఉన్నట్లయితే మళ్ళీ ధాన్యం కేటాయించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని రైసిమిల్లుల యజమానులు లక్ష్యాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా,కూలీలు,ఇతర కారణాలు లేకుండా లక్ష్యసాధనకు కృషి చేయాలని, ప్రతి మిల్లుకు కేటాయించిన లక్ష్యాల వారిగా పరిశీలన చేసి సిఎంఆర్ పూర్తి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మిల్లు సీజ్ చేయడం జరుగుతుందని మిల్లుల నుండి సిఎంఆర్ పంపించే వాహనాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో రెవెన్యూ, సంబంధిత అధికారులు పరిశీలన చేయవలసి ఉంటుందని,గన్నీ సంచుల కొరత ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వచ్చే శుక్రవారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ లక్ష్యాల సాధనపై పరిశీలన చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైస్

# సమాచారం ఆన్లైన్లో నమోదు సమయంలో అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాహుల్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజాపాలన కార్యక్రమంలో 5 గ్యారంటీల పథకాల కొరకు ప్రజలు అందించిన దరఖాస్తు ఫారలలో పొందుపరిచిన సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాహుల్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్లైన్లో వివరాల నమోదు ప్రక్రియను మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6 నుండి 17వ తేదీలోగా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నమోదు విధానంపై తహశిల్దార్లు, మున్సిపల్ వార్డు అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో వార్డుల వారిగా దరఖాస్తు సంఖ్య నమోదు చేసిన అనంతరం కులం, పుట్టిన తేదీ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్లైన్ ఫారంను ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తు ఫారంలో ఉన్న ప్రకారంగానే నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్నాథ్ లతో కలిసి పోలీసు, రెవెన్యూ, గనుల శాఖల అధికారులతో జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమంగా తరలించడాన్ని నియంత్రించేందుకు పోలీసు, రెవెన్యూ, గనుల శాఖల అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలించే ప్రాంతాలను 24 గంటలు పర్యవేక్షించాలని, వాహనాలను తనిఖీ చేసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల యజమానులకు 2 సార్లు జరిమానా విధించాలని, అయినప్పటికీ అక్రమ రవాణాను కొనసాగిస్తే కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న ప్రాంతాలైన కాలేజ్రోడ్, పాత మంచిర్యాల, ముల్కల ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ అధికారి బాలు, గ్రామీణ నీటి పారుదల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, ఎసిపిలు తిరుపతిరెడ్డి, సదయ్య, మోహన్, మంచిర్యాల, హాజీపూర్ తహశిల్దార్లు కె వై ప్రతాప్, శశికుమార్, భూగర్భ జల శాఖ అధికారి గణేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాజా ఎలక్టోరోల్ సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం




గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాజా ఎలక్టోరోల్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎలక్టోరోల్ అధికారులు, జిల్లా అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లతో ఎన్నికల సన్నద్ధ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ డా. పల్లా రాజేశ్వర రెడ్డి రాజీనామాతో ఖాళీ ఏర్పడ్డ వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక చేపట్టాల్సి ఉందన్నారు. ఎన్నిక నిర్వహణకు తాజా ఎలక్టోరోల్ రూపకల్పనకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేశారన్నారు. ఇట్టి షెడ్యూల్ మేరకు 30 డిసెంబర్, 2023 న పబ్లిక్ నోటీస్ జారీకాగా, 6 ఫిబ్రవరి, 2024 వరకు ఫారం-18 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. 24 ఫిబ్రవరి, 2024న డ్రాఫ్ట్ ఎలక్టోరోల్ ప్రచురణ, 24 ఫిబ్రవరి, 2024 నుండి 14 మార్చి, 2024 వరకు అభ్యంతరాల స్వీకరణ, 29 మార్చి, 2024 వరకు అభ్యంతరాల పరిష్కారం, 4 ఏప్రిల్, 2024 న తుది ఎలక్టోరోల్ ప్రచురణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అర్హత తేదీ 1 నవంబర్, 2023 కు కనీసం 3 సంవత్సరాలకు ముందు గ్రాడ్యుయేషన్, తత్సమాన అర్హత పూర్తి చేసియుండాలన్నారు. ప్రస్తుతం గ్రాడ్యుయేట్ గా నమోదు అయిన వారు, క్రొత్తగా నమోదు అయే వారు అందరూ ఇప్పుడు తాజాగా నమోదు కావాలన్నారు. దరఖాస్తు ఫారం-18 ద్వారా మాన్యువల్ గాను, వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో గాని నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు. నమోదుకు దరఖాస్తుతో పాటు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత ధృవీకరణ ప్రతి గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించాలని, ఫోటోగ్రాఫ్, అసెంబ్లీ నియోజకవర్గ ఎపిక్ కార్డ్ ప్రతి జతచేయాలన్నారు. ఎలక్టోరోల్ లో నమోదు కొరకు కళాశాలలు, బార్ అసోసియేషన్, కోర్టులో, ఐఎంఏ, సిఏ, ఇంజనీర్లు, బ్యాంకర్లు తదితర వృత్తిపరమైన సమూహాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతిఒక్కరు ఎలక్టోరోల్ లో నమోదయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్తఖమ్మం



తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మంజిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ అభినందన వేడుకలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం మల్లెమడుగు, ఎదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (10-01-24)FF_times of varha main (13-2).qxd 1/10/2024 7:16 AM Page 7



## పెండింగ్ చలానాల రాయితీకి జనవరి 10 తారీకు లాస్ట్ డేట్

### చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



జనవరి 10 వ తేదీతో పెండింగ్ చలానా పై రాయితీతో కూడిన సమయం ముగుస్తున్నందున వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ రాజేందర్ వాహనదారులను కోరారు... ఆయన వాహనదారులకు అవగాహన కల్పించారు. జనవరి 10 తారీకులోగా గడువు ముగుస్తుందని భారీ మొత్తంలో చలాన్లపై ప్రభుత్వం రాయితీని ఇచ్చినందున ఇలాంటి అవకాశాన్ని వాహనదారులందరూ ఉపయోగించుకొని, పెండింగ్ చలానాలను చెల్లించాలని ఆయన కోరారు. అవకాశం ముగిసిన తర్వాత ఎంత చలానా ఉందో అంత వాహనదారులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు... ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చలానా పెండింగ్ లో ఉన్న వాహనదారులు మీసేవ సెంటర్లలో , లేదా మీ మొబైల్ యాప్ లలో సైతం చెల్లించవచ్చని తెలిపారు.

## షేభాష్ అధికారులు అంటున్న ప్రజలు

### అక్రమ రవాణాల పైన ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అక్రమ రవాణాకు ఎవరైనా పాల్పడితే వారి పైన కఠిన చర్యలు తప్పవని సంబంధిత శాఖలకు చెందిన అధికారులు స్పష్టం చేస్తున్నారు.ఎక్కడ అక్రమ రవాణా జరుగుతుందో వెతికి మరి అక్రమాలు చేస్తున్న వాహనాలను సైతం పట్టుకుంటున్నారు. పోలీస్ శాఖ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు ఇలాగే విధులు నిర్వహిస్తే సమాజంలో అక్రమ రవాణా అనేది అసలుకే కనబడకుండా పోతుందని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. నిజామాబాద్ జిల్లా సిపి గారు మరియు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గారు మరియు బోధన్ ఏసిపి గారు ప్రత్యేక దృష్టి పెట్టడం వలన ఈ అక్రమ రవాణా పూర్తిగా బంద్ అయ్యే స్థాయికి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. అక్రమ రవాణాలకు పాల్పడుతున్న వారు సైతం దో నంబర్ దందాలను బంద్ చేసుకొని నిజాయితీ మార్గంలో నడవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కోటగల్లి దుర్గామాత ఆలయం క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని కోట గల్లి లో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయం కమిటీ పక్షాన ముద్రించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను మంగళవారం ఆలయం ఆవరణలో కమిటీ సభ్యులు, మాతా స్వాముల సమక్షంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్ కరకములచే ఆవిష్కరించడం జరిగింది. అనంతరం భక్తులకు క్యాలెండర్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆలయం కమిటీ ప్రతినిధులు, అమ్మ స్వాములు, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల పట్టివేత..

### 2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో సీఐ వీరయ్య తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని అనీసానగర్ లో ఒక వ్యక్తి కొంతమంది యువకులకు, కూలీ పనులు చేసుకొనే వారికి గంజాయి అమ్ముతున్నాడని సమాచారంతో ఎస్సై మహేందర్ అక్కడికి చేరుకొని గంజాయి అమ్ముతున్న అహ్మద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితుణ్ణి విచారించగా మహారాష్ట్ర లోని కొండల్వాడి కి చెందిన పార్వతీ బాయి దగ్గర నుండి కొనుగోలు చేసి ఆదిక డబ్బులు సంపాదించాలని ఆశతో ఇక్కడి యువతకు గంజాయి త్రాగడం అలవాటు చేసి అమ్ముతున్నానని చెప్పి తన నేరము ఒప్పుకున్నాడన్నారు. అట్టి గంజాయి అమ్మిన కొండల్వాడి కి చెందిన పార్వతీ బాయి (65)ని అరెస్టు చేసి విచారించగా తనకు నాందేడ్ కి చెందిన అహ్మెద్, నాయగావ్ కు చెందిన చౌహాన్ లు గంజాయిని సరఫరా చేస్తారని తెలుపడం జరిగిందన్నారు. వారిద్దరి దగ్గరి నుండి 2కిలోల గంజాయిని, హుక్క ను స్వాదీనం చేసుకుని వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పట్టణ సిఐ వీరయ్య, ఎస్సై మహేందర్ లను ఏసీపీ కిరణ్ కుమార్ అభినందించారు.

# శ్రీరాముని అక్షింతలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

అయోధ్యలో జనవరి 22న శ్రీ రామ మందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహించడంతో ప్రతి ఇంటికి రాములోరి అక్షింతలు పంపిణీ చేస్తుండగా,మంగళవారం పట్టణంలోని పోతులూరి వీరభద్ర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో సైతం భక్తులకు రాముల వారి అక్షతలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మీనారాయణ, పూజారి భీమోజు రమణాచార్యులు మాట్లాడుతూ అన్ని ఇంటికి అయోధ్య రాముని పూజిత అక్షింతలు చేరుతాయని, తెలిపారు. భక్తులు ఆలయ విశిష్టత తెలిపే ఆహ్వాన పత్రం, అయోధ్య పూజిత అక్షింతలను,చిత్రపటాన్ని, కరపత్రాన్ని తీసుకొని, ఇంట్లో ఉంచుకొని, అయోధ్య శ్రీరామచంద్రుడు ఆహ్వానాన్ని స్వీకరించి, జనవరి 22వ తేదీన అయోధ్య దీపావళి ప్రతి ఒక్కరు వైభవంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.అయోధ్యలో జనవరి 22న జరిగే బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవంను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రతి దేవాలయాల కేంద్రంగా శ్రీరామ నామ జప భజనలు, సంకీర్తనలు, సత్సంగాలు, హోమాలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా అదే రోజు సాయంత్రం ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించి, ప్రతి దేవాలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించి, దేవాలయ కేంద్రంగా గ్రామాలలో, నగరాలలో, పట్టణాలలో వాడవాడలా శోభయాత్ర నిర్వహించి, అయోధ్య దీపావళిని జరుపుకోవాలని కోరారు. హిందువులందరు అక్షింతల పంపిణీలో పాల్గొనాలని, అదే విధంగా జనవరి 22న తమ ఇండ్ల ముందు దీపాలు వెలిగించి,తలపై కొన్ని అక్షింతలు వేసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీలు ముత్తోజు రాజు,వలబోజు రాజవీరు, కటుకోజ్వల వేణు, వలబోజు బ్రహ్మచారి, పెందోట వెంకటేశ్వర్లు, కొప్పిశెట్టి ప్రసాద్,బిజెపి నాయకుడు మార్త కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో

## సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని తాడుకోల్ శివారులో గల టు బిహెచ్కె కమాన్ పక్కన ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం స్థానిక భక్తుల ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి మంగళవారం ఉదయం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగుతుందని నిర్వాకుడు గజ్జల ధనుంజయ్ గురుస్వామి తెలిపారు. గత 36 వారాల నుండి ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. డబల్ బెడ్ రూమ్ పరిధిలోని హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో సకాలంలో హాజరై సామీక హనుమాన్ చాలీసా ఉత్సవంలో పాల్గొని శ్రీ అభయ ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. మంగళవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి,జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి గౌరవ షబ్బీర్ అలీ,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది.

## ఐనవోలు నూతన ఎస్సైగా అనిల్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం నూతన ఎస్సైగా అనిల్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వి.ఆర్ లో నుండి ఐనవోలు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.



## జిల్లా ప్రిన్సిపల్ జడ్జిను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా అద్వైత్ కుమార్ సింగ్ పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కోర్టును సందర్శించి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే ఖాతాల్లో నిధులు విడుదల చేయాలి

### కామారెడ్డి కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి నియోజక వర్గంలోని దళిత బంధు యూనిట్లకు సం బందించిన దళిత బంధు లబ్ది దారు లందరు మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్కు వినతి పత్రం అంద జేసారు. కామారెడ్డి నియోజకవర్గంలోని దళితబంధు లబ్ధిదారులు కలెక్టరేట్ కార్యా లయం వద్ద పెద్ద మొత్తంలో దాదాపు 500 మంది సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ కు కలిసి వినతి పత్రాన్ని అంద జేశారు.ఈ సంద ర్భంగా నాయకులు మాట్లా డుతూ లబ్దిదారుల యొక్క ఖాతల్లో కొంత వరకూ నిధులు జమ జేయడం జరిగిందని, కానీ వాటిని లబ్ధిదారులు తీసుకోవడంలో జాప్యం జరుగు తుందని,కాబట్టి దళిత బంధు లబ్ధి దారులకు వెంటనే నిధులను విడుదల చేసి,బాధిత లబ్ది దారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.సిఎంరేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల్లో భాగంగా దళితులకు 12 లక్షల చొ ప్పున అయిన మంజూరు చేయాలని దళిత బంధు లబ్ధిదారులు కోరారు.ఈ కార్య క్రమంలో నాయకులు ప్రేమ్ కుమార్, స్వామి, రవి, శంకర్, రాజు, నర్సింలు,రవి,రాజయ్య ,రాజేందర్, ధన్‌రాజ్, రామస్వామి, శంకర్, గంగారాం, వెంకటేష్, రవి, ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

## ఐనవోలు జాతర బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు 2024 సంవత్సరము జాతర బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆహ్వానించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో, వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, అర్చకులు నరేష్ శర్మ వేద పారాయణ దారులు పురుషోత్తం శర్మ విక్రాంత్ వినాయక జోషి, జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్ కుమార్ పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
10-01-2024


## ప్రజా సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ప్రజా సంక్షేమ పథకాలు మొదటగా ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని హయత్ నగర్ లోని అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆయన చేతుల మీదుగా 21 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఇందిరమ్మ పాలన అందిస్తామని మూడు సంవత్సరాలుగా ప్రతి గ్రామంలోనూ తాను చెబుతూ వస్తున్నానని నా మాటలు ఈరోజు నిజమయ్యాయన్నారు. నియోజకవర్గంలోని కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు తమ వంతు బాధ్యతను సక్రమంగా నిర్వహించి ప్రజాసేవలో తరించాలని చేసిన మంచి పనులను పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రానికి మండల కార్యాలయం కొంత దూరంగా ఉండడం కొంత ఇబ్బందిగానే ఉందని త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా రాష్ట్ర ప్రజలపై ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాపై భారం ఉన్న అన్ని కష్టాలను అధిగమించి ప్రజల కోసం ప్రజలకిచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేరుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాలను పక్కకు పెట్టి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధికి అందరూ ఏకతాటి పైకి రావాలన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలవడమే ముఖ్యమన్నారు. యధా రాజా తథా ప్రజా అని పాలకుల పనితీరును బట్టి ప్రజల భవిష్యత్తు ఉంటుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్, జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, మెట్టు ఎంపీడీవో మమతాబాయి, మండల తాసిల్దార్ అరవింద్ దత్తు, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర మహేందర్ గౌడ్,చామ విజయ్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు,వివిధ గ్రామాల సర్పంచులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సర్కార్ కన్నెర్ర..

(మొదటి పేజీ తరువాయి)..



కార్యాలయంలో విజిలెన్స్ ఎస్పీ రమణారెడ్డి నేతృత్వంలో ఇద్దరు సీఐల బృందం తనిఖీలు నిర్వహించింది. తాళం వేసి ఉన్న కార్యాలయాన్ని తెరిపించి అందులోని రికార్డుల ను పరిశీలించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ ఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో అధికారుల బృందం మహదేవ్ పూర్ సాగునీటి కార్యాలయంలో సెంట్రల్ డిజైన్, ఆర్గనైజేషన్, క్వాలిటీ కంట్రోల్ విభాగాలల్లో సైతం దాడులు నిర్వహించి పలు రికార్డులను స్వాధీనం చేసుకుంది. నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం, డిజైన్‌కు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టక పోవడం, ప్రాజెక్ట్ తీసుకున్న రుణాల దుబారాపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్టు సమాచారం.

### సిట్టింగ్ జడ్జితో విచారణకు ఉత్తమ్ లేఖ

మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడంపై సిట్టింగ్ న్యాయమూర్తితో జ్యుడిషియల్ విచారణ జరుపుతామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో చేసిన తీర్మానం మేరకు సిట్టింగ్ జడ్జి విచారణ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశామని తెలిపారు. అక్కడి నుంచి అనుమతి రాగానే విచారణ ప్రారంభమవుతుంని పేర్కొన్నారు.

## నిరుపేదల సమస్యల పరిష్కారమే ఆందోజు రవీంద్ర చారి ఏకైక లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



పేదల పెన్నిధి గూడు లేని నిరుపేదలు ఎందరికో నీడ కల్పించి నిరుపేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ధన్యజీవి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అందోజు రవీంద్ర చారి జన్మదిన వేడుకలు మంగళవారం సిపిఐ హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. హయత్ నగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం సిపిఐ పార్టీ ఇన్చార్జి సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో సిపిఐ పార్టీ మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో విచ్చేసి అందోజు రవీంద్రాచారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి పోరాటాల ఫలితంగా ఇల్లులేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరిందన్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ బదులిస్తూ నిరుపేదలకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటూ నిరుపేదల సమస్యలపై ఉద్యమాలు చేస్తూ తనపై ఎన్ని అక్రమ కేసులు బనాయించిన వెన్నుచూపని ధీరుడు కామ్రేడ్ అందోజు రవీంద్ర చారి అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ పాపాయిగూడ సొంతింటి కల నెరవేర్చుకోవడానికి భూ పోరాటంలో పాల్గొంటున్న వేలాదిమంది నిరుపేదల పోరాటానికి అండగా ఉంటూ పేద ప్రజలే తన కుటుంబంగా భావించి తన కుటుంబాన్ని సైతం వదిలి భూ పోరాటంలో పాల్గొంటున్న గుడిసె వాసులకు అన్నివేళలా అందుబాటులో ఉండేలా గుడిసెలో నివసిస్తూ భూ పోరాటంలో తన వంతు ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. నిరుపేదల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆందోజు రవీంద్ర చారి జన్మదినం నిరుపేదలందరికీ పండుగ రోజు అని వారు అన్నారు. వేలాదిమంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి జీవితం ధన్యమైందన్నారు. నాయకుడిగా కాకుండా సేవకుడిగా భూ పోరాటంలో పాల్గొని గుడిసెలు వేసుకున్న నిరుపేదలను ఉదయం సాయంత్రం గుడిసెల్లో పర్యటించి వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ పేదలకు కొండంత భరోసా కల్పిస్తున్న ఆందోజు రవీంద్ర చారి నేటి నాయకులు అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోలోజు లక్ష్మణాచారి, సక్రు నాయక్, శ్రీదేవి సిపిఐ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ-రేస్‌పై చర్యలు తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)..



గత పాలకులు వారి కోరికలు తీర్చు కోవడానికి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చాక 'ఫార్ములా ఈ-రేసు'ను రద్దు చేయడంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ మాజీ మంత్రి కేటీఆర్‌పై మండిపడ్డారు. మంగళవారం సచివాలయ మీడియా సెంటర్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.

### ఆ రేస్ వల్ల రాష్ట్రానికి ఏం ఆదాయం వచ్చింది కేటీఆర్?

ఫార్ములా ఈ-రేసు రద్దుతో హైదరాబాద్ అభివృద్ధికి నష్టం జరిగిందని సోషల్ మీడియా 'ఎక్స్'వేదికగా కేటీఆర్ చేసిన ఆరోపణలను ఖండించారు. గతేడాది నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్‌తో హైదరాబాద్‌కు ఎలాంటి లాభం జరగలేదని, పైగా ప్రభుత్వ నిధులను అప్పనంగా ఒక ప్రైవేటు కంపెనీకి కట్టబెట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వంపై ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయని, ప్రతిపైసా ప్రజల అవసరాల కోసం మాత్రమే తాము ఖర్చు చేస్తామన్నారు. వాళ్లు ఎవరో హైదరాబాద్‌కు వచ్చి వెళ్లడానికి రూ.100 కోట్లు కట్టాలా? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేస్ నిర్వహణతో రాష్ట్రానికి ఎలాంటి ఆదాయం ఉండదని స్పష్టం చేశారు.

### ప్రజాభవన్‌లో రోజూ నన్ను కలవచ్చు

ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి చిన్న సంఘటన లేకుండా చాలా పకడ్బందీగా నిర్వహించామని భట్టి తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో ఇప్పటి వరకు 6.50 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసి లబ్ధి పొందారన్నారు. ప్రజా భవన్‌లో ఎవరైనా తనను ప్రతి రోజూ ఉదయం 8.30 నుంచి 9.30 వరకు కలవవచ్చని స్పష్టం చేశారు.

విడతల వారీగా రైతుబంధు నిధులు

రోజు వారీగా రైతు బంధు నిధులను విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఒక ఎకరం ఉన్న రైతులకు ఇప్పటికే రైతు బంధు నిధులు చెల్లించామని, రెండు ఎకరాలున్న రైతులకు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. విడతల వారీగా రైతులకు రైతుబంధు నిధులు ఇస్తామన్నారు.

## ఒక్కరికే రెండు పదవులు..!

### పార్టీ కోసం పని చేసే వారికి మాత్రం హ్యాండిచ్చారు

### బండ్లలో మేమే పెట్రోల్ పోసుకుని తిరగాల్సి వచ్చింది

### ఖమ్మం సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ నేతల ఆవేదన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ పార్లమెంటు సన్నాహక సమావేశాలు కాస్తా ఆవేశ సభలుగా, ఆవేదనలకు వేదికలుగా మారుతున్నాయి. ఈనెల మూడున ప్రారంభమైన ఈ సమావేశాల్లో ప్రతీ రోజూ వివిధ పార్లమెంటు స్థానాలకు చెందిన నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై తీవ్ర ఆక్రోశాన్ని, ఆగ్రహాన్ని వెళ్లగక్కటం పరిపాటిగా మారింది. వారు లేవనెత్తుతున్న అంశాలకు, వేస్తున్న ప్రశ్నలకు కేటీఆర్, హరీశ్‌రావు సహా ఇతర సీనియర్లందరూ సమాధానాలు చెప్పలేక తలలు పట్టుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఒకరకంగా క్షేత్రస్థాయిలోని నేతలు బీఆర్ఎస్ అధిష్టానాన్ని ఉతికి ఆరేస్తున్నారు. తాజాగా మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఖమ్మం పార్లమెంటు సన్నాహక సమావేశంలో సైతం ఇవే సీన్లు రిపీటయ్యాయి. ఎమ్మెల్సీ తాతా మధుకే ఆ జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టటంపై నాయకులు భగ్గుమన్నారు. 'ఎమ్మెల్సీ పదవి, పార్టీ జిల్లా అధ్యక్ష పదవి రెండూ ఆయనకేనా%ౌా%?' అంటూ వారు నిలదీసినట్టు సమాచారం. 'తమకు నచ్చిన వారికేమో ఒకటికి రెండు పదవులిస్తారు.. పార్టీ కోసం పని చేసే వారికి మాత్రం హ్యాండిస్తారు%ౌా%' అంటూ వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్టు తెలిసింది. పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని మధుకు కాకుండా వేరే వారికి ఇస్తే బాగుండేదంటూ నేతలు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ కార్యకర్తలకు లబ్ది చేకూరిందనీ, అందుకు భిన్నంగా బీఆర్ఎస్ హయాంలో గత పదేండ్ల కాలంలో ఏ ఒక్క రోజు క్యాడర్‌ను పట్టించుకోలేదని వారు వాపోయినట్టు సమాచారం. చివరకు బండ్ల(బైకులు)లో పెట్రోల్ పోసుకుని తిరగటానికి కూడా డబ్బులివ్వలేదనీ, దీంతో తామే జేబులోంచి డబ్బులు తీశామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ప్రణాళికలో చెప్పకుండా రైతు బంధును ఇవ్వటంలో ఆంతర్యమేంటంటూ ఈ సందర్భంగా పలువురు సీనియర్లు అడిగినట్టు వినికిడి. మరోవైపు మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలపై అనుకున్నంత స్థాయిలో ప్రచారం చేయలేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది.

# ధరణిపై కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణ యాలు తీసుకుంటోంది. తాజాగా సిఎం రేవంత్ మరో నిర్ణయం తీసుకున్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి ఐదుగురు సభ్యులతో కూడిన కమి టీని ఏర్పాటు చేస్తూ ప్రభు త్వం జిఓ 3లో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో సభ్యులుగా కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ పీటర్, భూ చట్టాల నిపుణులు, అడ్వకేట్ భూమి సునీల్, మాజీ డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్, సిసిఎల్ఎ మెంబర్ కన్వీనర్ ను నియమించింది. ఈ కమిటీ ధరణి పోర్టల్లో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారాలను రెడీ చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనుంది. ధరణి పోర్టల్లో చేయాల్సిన మార్పులకు సంబంధించి ఈ కమిటీ నివేదిక అందించనుంది. ధరణి పోర్టల్‌తో లక్షల్లో పెండింగ్ సమస్యలు ప్ర భుత్వం పేరుకుపోయాయి. అయితే ధరణి పోర్టల్ స్థానంలో 'భూ మాత' వెబ్‌పోర్టల్‌ను ప్రవేశపెడతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి కే ప్రకటించింది. కానీ, ఆ మార్పుతో పాటు భూ సమస్యల పరిష్కా రం వంటి అంశాలపై ఇప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకునే అవ కాశాలు లేకపోవడంతో 2017 లో చేసిన పొరపాట్లను పునరావృ తం కాకూడదని ప్రభుత్వం యోచిస్తోంది. ఎలాంటి కొత్త సమస్యలు తలెత్తకుండా, ఉన్న వాటికి శాశ్వత పరిష్కారాన్ని కనుకోవడంలో భాగంగానే కొత్తగా ఈ కమిటీ ని ప్రభుత్వం వేసినట్టుగా తెలిసింది. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో 33 మాడ్యూళ్లను అమల్లోకి తీసుకొచ్చినా భూముల సమస్యలు పరిష్కా రం కాలేదు. అందుకే భూమాత వెబ్ పోర్టల్ రూపకల్పనకు ముందే నాటి తప్పిదా లు పునరావృతం కాకుండా ప్రభుత్వం ముందుకెళుతోంది.రాష్ట్ర వ్యాప్తంగా అనేక భూ సమస్యలకు ధరణి పోర్టల్, కొత్త ఆర్వోఆర్ యాక్ట్ ద్వారా కూ డా పరిష్కారం కనిపించడం లేదు. అలాగే 33 మాడ్యూళ్ల ద్వారా రైతుల దరఖాస్తులు తగ్గడం లేదు. క్షేత్ర స్థాయిలోనూ అనేక వివాదాలు నెలకొంటున్నాయి. ఈ క్రమంలోనే లీగల్ ఎంపవర్‌మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్ సొసైటీ (లీఫ్స్) వంటి సంస్థతో పైలెట్ ప్రాజెక్టు చేపట్టేందుకు ఏర్పాట్లు సాగుతున్నట్టుగా తెలిసింది. 'భూమాత' వెబ్ పోర్టల్ తయారీ కంటే ముందే గ్రౌండ్ రిపోర్ట్ అధ్యయనం మంచిదని భావించిన ప్రభుత్వం ముందుగా భూ సమస్యల పరిష్కారానికి ఓ కమిటీని వేసింది.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066